
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవంలో ఎమ్మెల్యే సబితారెడ్డి, మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి తదితరులు


ఎన్టీఆర్‌నగర్ రాజీవ్‌చౌక్ వద్ద త్రివర్ణ పతాకావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి తదితరులు


లింగోజిగూడ డివిజన్‌లో త్రివర్ణ పతాకావిష్కరణలో జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్‌రెడ్డి కాలనీల ప్రతినిధులు


దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా, లలితానగర్‌లో వేడుకల్లో తెలంగాణ రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేష్‌యాదవ్, గడ్డిఅన్నారం కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల వేణుయాదవ్, సత్యనారాయణ


చైతన్యపురి డివిజన్ పరిధిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా


వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు హరిందర్‌రెడ్డి


వనస్థలిపురం కాంప్లెక్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నూతి శ్రీనివాస్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

● ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి: స్వాతంత్ర్య దినోత్సవాలను గురువారం జోన్ పరిధిలో వాడవాడలా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లెలగూడలోని మహేశ్వరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మీర్‌పేట్ మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పలువురు జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ రాజీవ్‌చౌక్ వద్ద మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ పాల్గొన్నారు. లింగోజిగూడ డివిజన్‌లోని పలు కాలనీలు, పాఠశాలల్లో జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ రాధధీరజ్‌రెడ్డి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. సరూర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. చంపాపేట డివిజన్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కాలనీలలో కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, హస్తినాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సుజాతానాయక్ జాతీయ జెండాలను ఎగురవేశారు. సైదాబాద్‌లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, త్రివేణినగర్, పూసలబస్తీ, లోకాయుక్తాకాలనీలో మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, ఐఎస్‌సదన్ డివిజన్‌లో కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.


సరూర్‌నగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, వివిధ కాలనీల ప్రతినిధులు


గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి


కర్మన్‌ఘాట్‌లోని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, గణేష్


మన్సూరాబాద్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు


బాలాపూర్‌లోని బండ్లగూడ ఇల్వా రైతు సొసైటీ వద్ద మేయర్ పారిజాతారెడ్డి, చైర్మన్ పెంటారెడ్డి, వైస్ చైర్మన్


సరస్వతీనగర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి


చేపలమార్కెట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి


రెడ్డిబస్తీలో స్వాతంత్ర్య వేడుకల్లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి


గడ్డిఅన్నారం గౌడసంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇన్‌స్పెక్టర్ నరేష్, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్‌గౌడ్


శాలివాహన పార్కులో స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, నర్సింహారెడ్డి


కంచన్‌బాగ్‌లో డీఆర్డీఓ టౌన్‌షిప్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చీఫ్ ఇంజనీర్ షేక్ గౌస్ మొహిద్దీన్


జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో వేడుకల్లో ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, సుజాత, తదితరులు


తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కౌన్సిలర్లు


హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇందిర, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి


హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో వేడుకల్లో తహసీల్దార్ జానకి, అనిల్‌కుమార్


హయత్‌నగర్‌లోని కోర్టులో జడ్జి సల్మా ఫాతిమా, బార్ అసోసియేషన్ నాయకులు సంతోష్‌కుమార్


తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘంలో డిస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య, కొత్త రాంరెడ్డి


అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ రవీందర్‌దత్


బాటసింగారం రైతుసేవా సహకార సంఘంలో సంఘం చైర్మన్ భరత్‌కుమార్ తదితరులు


పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ స్వప్నచిరంజీవి, వార్డు కౌన్సిలర్లు


కొత్తపేట సత్యానగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ పవన్‌కుమార్


న్యూనాగోల్‌లో ట్రస్టెడ్ అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రాజారావు


చంపాపేట బైరామల్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు


చంపాపేటలోని ప్రభుత్వ పాఠశాలలో కర్మన్‌ఘాట్ ఆలయ చైర్మన్ రఘుమారెడ్డి, హెచ్ఎం అనంతరెడ్డి


హస్తినాపురం డివిజన్ నందనవనంలో కార్పొరేటర్ సుజాతానాయక్ తదితరులు


బీఎన్‌రెడ్డినగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాలనీవాసులు


రక్తదాన శిబిరాన్ని సందర్శించిన డీసీపీ కాంతిలాల్ పాటిల్

రక్తదానం ప్రాణదానంతో సమానం : డీసీపీ

సైదాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరి జీవితాన్ని కాపాడిన వారు అవుతారని సౌత్ ఈస్ట్ డీసీపీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ గురువారం సైదాబాద్ చౌరస్తాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీపీ హాజరయ్యారు. పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిషోర్‌యాదవ్, బీజేపీ నాయకులు సహదేవ్‌యాదవ్, వీరేందర్‌యాదవ్, కాంగ్రెస్ నేత కోట్ల శ్రీనివాస్, పరిషత్ సభ్యులు వెంకటేష్, ప్రభాకర్, వినోద్, శేఖర్, జాన్సన్ పాల్గొన్నారు.

అగ్రికల్చర్‌కాలనీలో రక్తదాన శిబిరం

చంపాపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని అగ్రికల్చర్‌కాలనీలో గురువారం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో 60మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు జితేందర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

సైదాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణ సమష్టి బాధ్యతని, అందరి కృషితోనే చిన్నారులకు అమూల్యమైన బాల్యాన్ని అందించగలమని జువెనైల్ జస్టిస్ బోర్డు(జేజేబీ) హైదరాబాద్ చైర్‌పర్సన్ టీ.మాధవి అన్నారు. సైదాబాద్‌లోని జువెనైల్ హోంలను గురువారం ఆమె సందర్శించారు. హోం బాలలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసి వారిని ప్రోత్సహిస్తే దేశాభివృద్ధిలో వారు కీలకపాత్ర పోషించే అవకాశం ఉంటుందని అన్నారు. బాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జేజేబీ సభ్యులు అయేషా, జువెనైల్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బేగ్, రిటైర్డ్ జేడీ సుకుమార్, హోం సూపరింటెండెంట్‌లు నవీన్, సంఘమేశ్వర్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్-2 సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కొత్తపేట రాజీవ్‌గాంధీనగర్-2 సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. బస్తీవాసుల కోసం జలమండలి వారు ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా పబ్లిక్ నల్లాను కార్పొరేటర్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో నెలకొన్న ఇతర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు స్వామి, ప్రతినిధులు దుర్గేష్, భిక్షపతి, వాజిద్ పాల్గొన్నారు.

మాయమాటలతో బాలికను అపహరించి అత్యాచారం

● యువకుడు అరెస్టు

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మాయమాటలతో బాలికను అపహరించి ఆపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీనగర్ పరిధిలో ఉండే ఓ ఆటో డ్రైవర్ కుమార్తె(13) ఈనెల 7వ తేదీన పోచారం వంకమామిడిలో ఉండే అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం రాజాపేట గ్రామానికి చెందిన చిట్యాల చందు అలియాస్ పండు(19) అక్కడ బోనాల జాతరలో డీజే లైటింగ్ పనులు చేస్తున్నాడు. జాతరలో ఆమె అతడికి పరిచయమైంది. మాయమాటలు చెప్పి అతడు ఆమె వివరాలు తీసుకున్నాడు. పథకం ప్రకారం ఈనెల 13న అతడు ఆమెకు ఫోన్ చేసి, మాయమాటలు చెప్పి తన స్నేహితుడి గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే రోజు కుమార్తె కనిపించకపోవడంతో అంతటా వెతికి విఫలమై రాత్రి 11గంటలకు తండ్రి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 14వ తేదీన పండు బాలికను ఆమె ఇంటి వద్ద వదిలి వెళ్లిపోయాడు. అతడు తనపై అత్యాచారం చేశాడని తల్లిదండ్రులకు చెప్పడంతో తండ్రి మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని ఎల్బీనగర్ మెట్రో వద్ద గురువారం మధ్యాహ్నం అరెస్టు చేసి, విచారణ అనంతరం రిమాండుకు తరలించారు.

డీఆర్డీఓ టౌన్‌షిప్‌లో కన్వెన్షన్‌హాల్ ప్రారంభం

చంపాపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కంచన్‌బాగ్ డీఆర్డీఓ టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మించిన సప్తపది కన్వెన్షన్‌ను గురువారం డీఎస్, డీజీ(ఎంఎస్ఎస్)యు.రాజబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కన్వెన్షన్‌హాల్ పక్కన ఉన్న సప్తస్వర్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ఎస్టేట్స్ సౌత్ సీసీఈ(ఆర్డీ) డాక్టర్ అనిల్‌ఖురానా సమక్షంలో డీఆర్డీఎల్ డైరెక్టర్ జీఏ శ్రీనివాసమూర్తి ప్రారంభించారు. డీఆర్డీఓ టౌన్‌షిప్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్‌ను వారు అభినందించారు.


సప్తపది కన్వెన్షన్‌హాల్‌ను ప్రారంభిస్తున్న డీఎస్, డీజీ(ఎంఎస్ఎస్) రాజబాబు

సేవ్ హిందూస్.. ఇన్ బంగ్లాదేశ్

● మీర్‌పేటలో నిరసన ర్యాలీ

వనస్థలిపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న నరమేధానికి నిరసనగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఆదర్శహిల్స్ నుంచి మీర్‌పేట చౌరస్తా వరకు నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, హిందువుల ఐక్యత ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో జిహాది పేరుతో హిందువుల సంఖ్యను తగ్గించి వారి సంఖ్యను పెంచుకొనే ప్రయత్నం చేస్తున్నారని తిరుపతిరెడ్డి అన్నారు. ఇలాంటి వారి పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. బంగ్లాదేశ్‌లో మహిళలు, చిన్న పిల్లలు అని చూడకుండా హిందువుల ఆస్తులను ధ్వంసం చేస్తూ హిందువుల పట్ల క్రూరంగా వ్యవరిస్తూ నరమేధం సృష్టిస్తున్నారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


మధిర, వికారాబాద్‌లలో కొత్త జైళ్ల నిర్మాణాలకు చర్యలు

● జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మధిర, వికారాబాద్‌లలో కొత్త జైళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా వెల్లడించారు. చంచల్‌గూడలోని జైళ్లశాఖ సీకా పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ కొత్తగా సిద్దిపేటలో హై సెక్యూరిటీ జైలు ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్, నల్గొండ కేంద్ర కారాగారాలలో నూతన బ్యారక్‌ల నిర్మాణం, మధిర, వికారాబాద్‌లలో కొత్త జైళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే స్థల సేకరణ చేశామని వెల్లడించారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీల కుటుంబసభ్యులకు, విడుదలైన ఖైదీలకు జీవనోపాధి సహాయం కోసం రుణాలు, స్వయం ఉపాధి అందజేస్తున్నట్లు తెలిపారు. జైళ్ల పరిపాలనను ఆధునీకరించే కేంద్ర ప్రభుత్వం పథకం మోడల్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్ 2023 పకడ్బందీగా అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరంగల్, హైదరాబాద్‌లో మరిన్ని పెట్రోల్ బంకులు ఏర్పాటు పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. చంచల్‌గూడ, సంగారెడ్డి జైళ్లలో స్టీల్ ఫర్నిచర్ యూనిట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఐజీలు వై. రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.


గౌరవ వందనం చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా, ఐజీలు రాజేష్, మురళీబాబు

సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా వేములయ్యగౌడ్ నియామకం



వనస్థలిపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18న అధికారికంగా నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా వనస్థలిపురానికి చెందిన అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ సంఘాల జేఏసీ కో-చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం వేములయ్యగౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జయంతి ఉత్సవాలకు గౌడ కులస్థులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.


అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో మాజీ సర్పంచ్ సబిత తదితరులు

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో మాజీ సర్పంచ్ తొర్పునూరి సబితాధనుంజయగౌడ్ తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని గురువారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితాధనుంజయగౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బరిగేల రాములు, వీరన్న, సతీష్, పరుశురాం, నాగరాజు, సోమేష్, శరత్, శశి పాల్గొన్నారు.

రజకుల సమాధులు కూల్చేసిన వారిపై ఫిర్యాదు

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నాగోల్ శ్మశానవాటికలో రజకుల సమాధులు కూల్చేసిన వారిపై రజక సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ శ్మశానవాటికలో ప్రహరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు శ్మశానవాటికలో గల రజకుల సమాధులను కూల్చివేశారు. విషయం తెలుసుకున్న రజకులు వాటిని పరిశీలించారు. గురువారం స్థానిక రజక సంఘం నాయకుడు బొడ్డుపల్లి సంజీవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాధులను కూల్చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాధుల కూల్చివేత వెనుక బడా నాయకుల హస్తం ఉందని రజక నాయకులు ఆరోపిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.